ఎంపీపీపై అవిశ్వాస పరీక్ష విషయమై వివాదం

- **ఎంపీటీసీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు**

మల్యాల, ఏప్రిల్ 1: మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మిట్టపల్లి విమలపై నేడు ప్రవేశపెట్టిన అవిశ్వాస పరీక్ష విషయమై మ్యాడంపల్లి గ్రామంలో ఇటీవల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీటీసీల మధ్య వివాదం తలెత్తడంతో బల్వంతాపూర్ ఎంపీటీసీ సంగా నిరవిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. మల్యాల ఎస్ఐ అబ్ధుల్ రహీం తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 16న మల్యాల మండలానికి చెందిన కొంతమంది ఎంపీటీసీలు మ్యాడంపల్లి గ్రామశివారులోని ముదు గంటి మహిపాల్‌రెడ్డి మామిడితోటలోని గెస్ట్ హౌజ్‌లో ఎంపీపీపై పెట్టిన అవిశ్వాస విషయమై చర్చించేందుకు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే సభ్యులందరూ మాట్లాడుకుంటున్న క్రమంలో బల్వంతాపూర్ ఎంపీటీసీ సంగాని రవి, నూకపల్లి ఎంపీటీసీ మారంపల్లి నర్సవ్వ భర్త నారాయణను కులం పేరుతో దూషించాడని, ఇందుకుగానూ ఇద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి ఈనెల 31న మిగతా సభ్యులు సమావేశం నిర్వహించారు. సమావేశానికి బల్వంతాపూర్ ఎంపీటీసీ సంగాని రవి హాజరు కాకపోవడంతో, ఫోన్‌లో సంప్రదించడానికి యత్నించిన అందుబాటులోకి రాలేదు. దీంతో తనను కులం పేరుతో దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మారంపల్లి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

తాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన

- **కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్**

జగిత్యాల, ఏప్రిల్ 1: రెండు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరాకు కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎస్ శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులతో మాట్లాడారు. ఎండ దెబ్బ తగిలితే తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేసి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, డీఆర్డీఏ సంపత్‌రావు, డీఎంహెచ్‌వో శ్రీధర్, డీఈవో జగన్ మోహన్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్ రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతీరాం, డీపీవో దేవరాజ్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరు రహమాన్, మిషన్ భగీరథ ఈఈ సతీశ్, ఈఈ గ్రిడ్ శేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మల్యాలలో కవాతు చేస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

పోలీస్ బలగాల కవాతు

మల్యాల, ఏప్రిల్ 1: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కేంద్ర సాయుధ బలగాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మల్యాల మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ చౌరస్తా నుంచి అంగడిబజార్ వరకు పోలీసు బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. అడిషనల్ ఎస్పీ భీంరావు, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సంయుక్తంగా మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ, శాంతి భద్రతలకు విఘాతం లేకుండా ఉండేందుకు ముందస్తుగా కేంద్ర బలగాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, సీఐ నీలం రవి, ఎస్ఐలు అబ్ధుల్ రహీం, కందుకూరి కుమారస్వామి, సందీప్, రామకృష్ణ, ఆర్ఐ వేణు, సీఐఎస్ఎఫ్ సాయుధ బలగాల సభ్యులు, డిస్ట్రిక్ట్ గార్డులు, మహిళా కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, GURUDEEP SINGH, R/o. 8-2-86/4, Hariharanagar, Kattarampur, Karimnagar, TS. Changed My Name as SARDAR GURUDEEP SINGH, S/o. Sardar Nirmal Singh.
NT-311780

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నిత్యావసర సరుకుల అందజేత

మేడిపల్లి, ఏప్రిల్ 1: కొండాపూర్ గ్రామానికి చెందిన ఎదులాపురం రాములు, గంగు దంపతులు ఇటీవల మృతి చెందారు. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు. వీరి ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న ఫ్రెండ్స్ సొసైటీ యూత్ సభ్యులు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను సోమవారం వారికి అందజేశారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ సొసైటీ యూత్ సభ్యులు మధు, నాగేశ్, క్రాంతికుమార్, మాధవ్, మల్లేశ్ యాదవ్, ప్రవీణ్, వెంకటేశ్, శ్రీకాంత్, శేఖర్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 1: అయిలాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నీ సోమవారం ముగిసింది. పదిరోజులుగా అయిలాపూర్‌లో నిర్వహించిన టోర్నీలో ఆరు జట్లు పాల్గొన్నాయి. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వెంకట్ వారియర్ జట్టు గెలువగా, కేఎస్ఆర్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. గెలుపొందిన జట్టుకు రూ.20వేల నగదుతో పాటు బహుమతిని అందజేయగా, రన్నరప్ జట్టుకు రూ.10వేల నగదు, బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బోడ గంగాధర్ పాల్గొన్నారు.

'సుంకె' పరామర్శ

కొడిమ్యాల, ఏప్రిల్ 1: నాచుపల్లి, కొడిమ్యాలలో మృతుల కుటుంబాలను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కొడిమ్యాలకు చెందిన వొడ్నాల ధర్మయ్య, నాచుపల్లికి చెందిన కోలకాని అక్షయ్ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, అంబటి తిరుమలేశ్, కొత్తూరి స్వామి, నర్సింగ్, రాకేశ్ తదితరులున్నారు.

ధర్యయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రవిశంకర్

కొనుగోళ్లు కేంద్రాలు ప్రారంభం

మల్యాల/మెట్‌పల్లి రూరల్/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/మల్లాపూర్/మేడిపల్లి/ కొడిమ్యాల/గొల్లపల్లి/పెగడపల్లి/కోరుట్ల రూరల్/కథలాపూర్, ఏప్రిల్ 1: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ డీలర్లకు అమ్మకుండా, కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మార్కెటింగ్ శాఖ ఏడీఏ ప్రకాశ్, ఐకేపీ ఏపీఎంలు సూచించారు. మల్యాల మండలకేంద్రంలో మార్కెటింగ్ శాఖ ఏడీఏ ప్రకాశ్, ముత్యంపేట, తాటిపల్లిలో ఐకేపీ ఏపీఎం చిన్న రాజయ్య, మెట్‌పల్లి మండలం పాటిమీది తండాలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ ఉమాపతి, ఆత్మకూర్, ఆత్మనగర్, జగ్గసాగర్, ఏఎస్సార్ తండా, సత్తక్కపల్లిలో ఐకేపీ అధికారులు, ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్, వేములకుర్తిలో యామాపూర్ సహకారం సంఘం సీఈవో మహేందర్, బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి, మంగెళ, కొల్వాయి సారంగాపూర్ మండలం రేచపల్లి, సారంగాపూర్, అర్పపల్లి, లక్ష్మీదేవిపల్లి, పెంబట్ల, రంగపేట, లచ్చనాయక్ తండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ఏపీఎం, సారంగాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో బట్టపల్లి, పోతారం, నాయకపు గూడెం, మేడారం తండా, భీంరెడ్డి గూడెం, ధర్మనాయక్ తండా, నాగునూర్, లచ్చక్కపేట, రంగపేట, వడ్డెరకాలనీలో అధికారులు, మల్లాపూర్, మండలం సాతారం, గుండంపల్లి, చిట్టాపూర్, ముత్యంపేట, రాఘవపేట, సిరిపూర్, కుస్తాపూర్, రత్నాపూర్, మొగిలిపేట, ఓబులాపూర్, వాల్గొండ, వెంకట్రావుపేటలో ఐకేపీ సెర్ప్ ఏపీఎం దేవరాజ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అలాగే మేడిపల్లి మండలం దమ్మన్నపేట, కాచారంలో ఏపీఎం గట్ల అశోక్, మేడిపల్లి మండలం వల్లంపల్లి, భీమారం మండలం గోవిందారం, మోత్కురావుపేట, మన్నెగూడెంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, కొడిమ్యాల, చెప్యాల, సూరంపేట, తిప్పాయిపల్లి, గంగరాంతాండ, చింతల్లపల్లి, రామ్‌సాగర్, హిమ్మత్‌రావుపేట, అప్పారావుపేటలో ఆయా గ్రామాల కార్యదర్శులు, సీసీలు, గొల్లపల్లి మండలం వెనుగుమట్ల, బొంకూర్, వెంగళాపూర్‌లో ఏపీఎం త్రివేణి, పెగడపల్లి మండలం మద్దులపల్లి, ఐతుపల్లి, రాంబద్రునిపల్లిలో మండల సెర్ప్ ఏపీఎం సమత, అలాగే పెగడపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో మద్దులపల్లి, ఆరవల్లి, దోమలకుంట, లింగాపూర్, సుద్దపల్లి, శాలపల్లి, కొండాయపల్లి, వెంగళాయిపేటలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శివనాగేందర్‌రెడ్డి, కోరుట్ల రూరల్ మండలంలోని ధర్మారంలో మండల వ్యవసాయాధికారి నాగమణి, మదాపూర్, పైడిమడుగు, మోహన్‌రావుపేట, వెంకటాపూర్, ధర్మారం, అయిలాపూర్‌లో ఏపీఎం శంకర్, కథలాపూర్ మండలం చింతకుంట, భూషణరావుపేట, పెగ్గెర్ల, తక్కళ్లపెల్లి, పోతారం, అంబారిపేట, తాండ్యాల, దూలూర్‌లో సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వనజ, తదితరులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామన్ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,183, ఏ-గ్రేడ్‌కు రూ. 2,203 మద్దతు ధర చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకొచ్చేటప్పుడు దుమ్ము, ధూళి లేకుండా తీసుకురావాలని రైతులకు సూచించారు.

మేడిపల్లి: భీమారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం అశోక్

బాధితులకు భరోసా కల్పించాలి: ఎస్పీ

మెట్‌పల్లి, ఏప్రిల్ 1: ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పోలీస్ అధికారులకు సూచించారు. త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి, సిబ్బంది పని తీరు గురించి ఆరా తీశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తులు, రౌడీ షీటర్లు, సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహించి ఓటర్లకు భద్రతాభావాన్ని కలిగించాలన్నారు. డయల్ 100కు వచ్చిన కాల్స్‌పై తక్షణమే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వారిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేసి, కదలికలను గమనించాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ డీఎస్పీ ఉమామహేశ్వర రావు, సీఐ నవీన్, ఎస్ఐ చిరంజీవి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

ఆలయాల్లో చోరీ

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1: వర్షకొండ గ్రామంలోని పలు ఆలయాల్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వర్షకొండలోని వేంకటేశ్వరస్వామి, బ్రహ్మంగారి, పెద్దమ్మ, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయాల గుడి తాళాలను పగుల గొట్టి చోరీకి పాల్పడ్డారు. కాగా వేంకటేశ్వస్వామి ఆలయంలో సీతమ్మ వారి రెండు గ్రాముల బంగారు పుస్తెలతాడు, బ్రహ్మాంగారి ఆలయంలో గోవిందమ్మ 1.5గ్రాముల బంగారు పుస్తులతాడు చోరీకి గురైంది. కాగా గ్రామ కార్యదర్శి రాకేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

ప్రతి పాఠశాలలో సైన్స్‌ల్యాబ్ తప్పనిసరి

జగిత్యాల, ఏప్రిల్ 1: ప్రతి పాఠశాలలో సైన్స్‌ల్యాబ్ తప్పనిసరిగా ఉండాలని జిల్లా విద్యాధికారి జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో మానస ఎక్స్‌లెన్స్ స్కూల్‌లో సోమవారం ప్రత్యేకంగా నిర్మించిన నూతన భవనంలో అత్యాధునిక, అధునాతన టెక్నాలజీతో సకల సౌకర్యాలతో ప్రత్యేకంగా నిర్మించిన సైన్స్‌ల్యాబ్‌ను డీఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సిద్ధాంత పరంగా, మౌఖికంగా నేర్చుకున్న దానికంటే ప్రయోగాత్మకంగా నేర్చుకున్న జ్ఞానం శాశ్వతం అన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రావు, డైరెక్టర్లు హరిచరణ్‌రావు, మౌనిక రావు, ప్రిన్సిపాల్ రజితారావు పాల్గొన్నారు.

సొంతగూటికి బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 1: యూసుఫ్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు సోమవారం సొంత గూటికి చేరగా, వారిని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అచ్చ చంద్రశేఖర్, బీఆర్ఎస్ సోషల్‌మీడియా ఇన్‌చార్జి లింగంపల్లి ప్రణీత్‌కుమార్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కల్యాణ్‌తో పాటు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లోకి వచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, నాయకులు ఎనుగందుల సత్యనారాయణగౌడ్, గడిగొప్పుల గోపాల్ పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన యూసుఫ్‌నగర్ నాయకులతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

పెగడపల్లి, ఏప్రిల్ 1: మద్దులపల్లి గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థిని పూసాల వైష్ణవి(20) సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. డిగ్రీ 2, 3వ సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపం చెందిన వైష్ణవి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. తండ్రి రాజేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఒలంపియార్డు విద్యార్థులకు రాష్ట్ర స్థాయి అవార్డులు

అవార్డులు అందజేస్తున్న నిర్వాహకులు

జగిత్యాల, ఏప్రిల్ 1: అభ్యసోత్సవంలో భాగంగా జరిగిన పరీక్షల్లో ఐఐటీ ఒలంపియార్డు విద్యార్థులు రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించారని అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ భోగ రవి ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఇస్రో శాటిలైట్ శాస్త్రవేత్త హరినాథ్‌శర్మ విద్యార్థులకు అవార్డులు అందజేశారు. రాష్ట్ర స్థాయిలో 1,2,3వ స్థానాల్లో నిలిచిన 14మంది విద్యార్థులు అవార్డులు అందుకున్నారు. విద్యార్థులను ట్రస్మా రాష్ట్ర నాయకుడు యాదగిరి శేఖర్‌రావు, అభ్యాస స్కూల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, దంత వైద్యురాలు డాక్టర్ సృజన, కిషన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

ఎన్ఎస్‌వీ (అల్ఫోర్స్) వార్షికోత్సవం

మల్యాల, ఏప్రిల్ 1: మల్యాల మండలం ఎక్స్‌రోడ్ చౌరస్తాలో గల ఎన్ఎస్‌వీ (అల్ఫోర్స్) పాఠశాల రెండో వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో యాంత్రికమైన జీవన శైలిలో ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలకు కొంత సమయం వెచ్చించాలన్నారు. అనంతరం క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కార్యక్రమంలో సీఐ రవి, కరస్పాండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనూష, ఏవో జాన్సన్, పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 1: టీఎన్జీవో సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి హన్మంతరావు, వహిదుద్దీన్, మెప్మా ఏవో శ్రీనివాస్, టీఎన్జీవో నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మల్లాపూర్, ఏప్రిల్ 1: పాతదాంరాజ్‌పల్లిలోని ప్రధాన కూడలి వద్ద గ్రామానికి చెందిన సుతారి రాజన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు లయన్స్ క్లబ్ సభ్యుడు సుతారి రాజేందర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మైదాస్ శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

పసుపు @ రూ.15,001

మెట్‌పల్లి, ఏప్రిల్ 1: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం పసుపు కాడి రకానికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.15,001 ధర పలికింది. కనిష్ఠంగా రూ.3,000, పసుపు గోళకు గరిష్ఠంగా రూ.14,066, కనిష్ఠంగా రూ.5,555, పసుపు చూరకు గరిష్ఠంగా రూ. 12,191, కనిష్ఠంగా రూ.3,111 ధర పలికింది.

రూ.73వేలు సీజ్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1: ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ శివారులోని అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో రూ.73వేలు పట్టుబడినట్లు ఎస్ఐ అనిల్ సోమవారం తెలిపారు. నిజామాబాద్ నుంచి మెట్‌పల్లి వెళ్తున్న ఓ కారులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.73వేల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు వినతి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 1: పైడిమడుగులోని హరిజనవాడలో రేషన్ దుకాణాన్ని అర్హులైన వారికి కేటాయించాలని కోరుతూ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు సోమవారం గ్రామ యువకులు వినతిపత్రాన్ని అందజేశారు. నాలుగేళ్ల క్రితం రేషన్ దుకాణ నిర్వాహకుడు అవకతవకలకు పాల్పడగా తహసీల్దార్ లైసెన్స్ రద్దు చేశారు.

అందుబాటులో హాల్ టికెట్లు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1: మండలంలోని స్థానిక మోడల్ స్కూల్‌లో 2024-25 సంవత్సరానికి గానూ ఆరో తరగతి నుంచి పదోతరగతి వరకు ప్రవేశ పరీక్ష రాయడానికి హాల్ టికెట్లు విడుదలైనట్లు పాఠశాల పిన్సిపాల్ దాసిర నవీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 7న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

ప్రకాశ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కొప్పుల

'నమస్తే తెలంగాణ' బ్యూరోకు కొప్పుల పరామర్శ

జగిత్యాల, ఏప్రిల్ 1: 'నమస్తే తెలంగాణ' కరీంనగర్ ఎడిషన్ బ్యూరో ఇన్‌చార్జి కడపత్రి ప్రకాశ్‌రావు తల్లి సావిత్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సోమవారం సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ, నాయినివారిపల్లి గ్రామంలో ప్రకాశ్‌రావు కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. సావిత్రి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కొప్పుల వెంట పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమణారావు, తదితరులు ఉన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్ దంపతుల పూజలు

మొక్కులు చెల్లించుకుంటున్న జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

సారంగాపూర్, ఏప్రిల్ 1: పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, సురేశ్ దంపతులు స్వామి వారిని దర్శించుకుని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రావు ఉన్నారు.

నర్సన్న సన్నిధిలో ప్రభుత్వ విప్

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ఏప్రిల్ 1: ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా సోమవారం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. కాగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఉగ్ర నారసింహ స్వామి ఏకాంతోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు.

బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

కోరుట్లలో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం నూతన కార్యవర్గం

కోరుట్ల, ఏప్రిల్ 1: కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం సోమవారం కోర్టు బార్ అసోసియేషన్ హల్లో న్యాయమూర్తి పావని సమక్షంలో జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన్నీరు శ్రీనివ